# 28 నుంచి ఎఫ్ & ఓలో మరో 16 కంపెనీలు

ముంబయి: ఫ్యూచర్స్, ఆప్షన్ల (ఎఫ్అండ్ఓ) ట్రేడింగ్ విభాగంలో ఈనెల 28 నుంచి మరో 16 కంపెనీల షేర్లను ఎన్ఎస్ఈ చేర్చింది. వీటిలో మహానగర్ గ్యాస్, మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ ఆఫ్ ఇండియా, నెస్లే ఇండియా, రేమండ్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఉన్నాయి. మిగిలిన కంపెనీల విషయానికొస్తే.. బెర్జర్ పెయింట్స్, కెన్ ఫిన్ హోమ్స్, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్, గుజరాత్ స్టేట్ ఫెర్టిలైజర్స్, వి-గార్డ్ ఇండస్ట్రీస్, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, మంగళూర్ రిఫైనరీ, బలరాంపుర్ చినీ మిల్స్, బాలకృష్ణ ఇండస్ట్రీస్, ఎన్‌బీసీసీ కంపెనీల షేర్లు ఎఫ్అండ్ఓ విభాగంలో ట్రేడ్ కానున్నాయి.